
కురిచేడు: జ్ఞానప్రసూనాంబదేవి..


పుల్లలచెరువులో..


దర్శి: పోలేరమ్మ తల్లి..


దర్శి: మహిషాసురమర్దినిగా కనకదుర్గమ్మ


దర్శి: దద్దాలమ్మ అమ్మవారు..


వై.పాలెం: పార్వతీదేవి అలంకరణలో అమ్మవారు

మహిషాసురమర్దినిగా కనకదుర్గమ్మ


పెద్దారవీడు: రాజ్యలక్ష్మి అమ్మవారు

దర్శి: విజయదశమిని పురస్కరించుకుని దర్శిలో దేవీ నవ రాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవార్లను పూల మాలలతో అందంగా అలంకరించారు. కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్ది నిగా దర్శనం ఇచ్చారు. పోలేరమ్మ ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్దినిదేవిగా దర్శనం ఇచ్చారు. వీణ,పూల మాలలతో అందంగా అలంకరించారు. ఆలయంలో సామూ హిక కుంకుమార్చన, హోమం నిర్వహించారు. దద్దాలమ్మ ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్దినీదేవిగా దర్శనం ఇచ్చారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మ వారు మహిషాసురమర్దినిగా దర్శనం ఇచ్చారు. అమ్మవారిని పూలమాలలతో అందంగా అలంకరించారు.

యర్రగొండపాలెం: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు బుధవారం రాజరాజేశ్వరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం దేవినవరాత్రి మహోత్సవ శాంతి హోమం, పూర్ణహుతి, రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత కొప్పుకొండ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీలక్ష్మీదేవి అమ్మవారు మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

పెద్దారవీడు: విజయదశమి శరన్నవరాత్రి వేడుకల సంద ర్భంగా మండలంలో రాజంపల్లె సమీపంలో వెలసిన ద్రాలికొండ తిరుమలనాథస్వామి ఆల యంలో రాజ్యలక్ష్మి అమ్మవారు వేదవతి అలంకరణలో భక్తులకు బుధవారం దర్శనమి చ్చారు. అర్చకులు భవానీ ప్రసాద్, కృష్ణమూర్తి ఆధ్వర్యం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పట్టువస్త్రాలు, ఆభరణాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉభయదాతలుగా నాయీబ్రహ్మణ అన్నసత్రం సభ్యులు వ్యవహరించారు.

పుల్లలచెరువు: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహార్నవమిని పురస్కరించుకుని పదో రోజు పలు ఆలయాల్లో అమ్మవారు జగన్మాత మహిషాసురమ ర్దిని దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయాల్లో పూజలు, అభిషేకాలు చేశారు. చల్లగా చూడు తల్లీ అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు.

దొనకొండ: దేవీశరన్నవ రాత్రుల్లో భాగంగా 10వ రోజు బుధవారం ఆనంద ఆశ్రమంలో ఈశ్వరీ మహాదేవి మహి షాసురమర్దినిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి గణపతి పూజ, అమ్మవారికి అభిషేకాలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వెంకటాపురం గ్రామానికి చెందిన ఏడుమాటి కాశయ్య అన్నదానం చేశారు.

కురిచేడు: దేవీశరన్నవరాత్రుల్లో భాగంగా పదో రోజు బుధవారం శ్రీజ్ఞానప్రసూనాంబదేవి భక్తులకు శ్రీమహి షాసురమర్దినిగా దర్శనమిచ్చింది. భక్తులతో ఆలయ పూజారి కురిచేటి సుబ్బారావు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసా దాలు వితరణ చేశారు.

జగజ్జననికి భక్త నీరాజనం

పెద్దదోర్నాల: దసరా నవరాత్రులు పట్టణంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. పలు దేవాలయాల్లో అమ్మ వారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. జగజన నిని దర్శించుకున్న భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం లో వాసవీమాత అమ్మవారి మూలవిరాట్‌కు తెల్లవారు జామున క్షీరాభిషేకం, కుంకుమార్చన చేశారు. అమ్మవారికి ఆలయ అర్చకులు బిదరె రాంప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక ఏక రుద్రాభిషేకం, చండీపారాయణం నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో అమ్మవారికి శ్రీల లితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. బుధవారం వాసవీ అమ్మ వారు శ్రీ మహాచండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

త్రిపురాంతకం: దసర శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మహర్న వమి ప్రత్యేక పూజలు శ్రీబాలాత్రిపురసుందరీదేవి, శ్రీపార్వతి త్రిపురాంతకే శ్వరస్వామి వారి ఆలయాల్లో వైభవంగా నిర్వహించారు. త్రిపురాంతకం ఆల యాలకు పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. ప్రత్యేక పూజలు, కుంకుమార్చనల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.


దొనకొండ: పూజలు చేస్తున్న మహిళలు


త్రిపురాంతకం: ప్రత్యేక అలంకారంలో బాలాత్రిపురసుందరీదేవి


త్రిపురాంతకం: ప్రత్యేక పూజల్లో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి

మిర్చి సాగుపై రైతుల వెనుకంజ

- గతేడాది తీవ్ర నష్టాలు
- ఆదుకోని కూటమి ప్రభుత్వం

పెద్దారవీడు: మిర్చి సాగుపై అన్నదాతలు ఆసక్తి చూపడం లేదు. రెండేళ్ల తీవ్ర నష్టాలు చవి చూడటంతో ఆ పంట సాగుకు రైతులు ఈ ఏడాది ముందుకు రావడం లేదు. పెట్టుబడి ఖర్చులు పెర గడం, ఎరువుల కొరత, ధరలు, కూలి రెట్టింపు కావడం, ఖరీదైన పురుగు మందులు తప్పనిసరిగా వాడాల్సి రావడం, పంటకు తెగుళ్లు..ఇవన్నీ రైతుల పరిస్థితిని మరింత దారుణంగా మార్చాయి. అంతే కాకుండా గతేడాది పండించిన మిరప పంటకు కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించక పోవ డంతో ఎకరాకు రూ.లక్షల్లో నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. రైతులే దేశానికి వెన్నముక అన్న ప్రభుత్వాలు రైతు అప్పుల బాధతో ఆత్మ హత్యలు చేసుకుంటుంటే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోరు బావుల కింద సాగు చేసే మిరప పంటకు బదులుగా ప్రత్యా మ్నాయ పంటల సాగు వైపు రైతులు ఎక్కువ శాతం మక్కువ చూపుతున్నారు. నియోజకవర్గంలో గతేడాది దాదాపు 18 వేలు ఎకరాల్లో సాగు చేశారు. కానీ ఏడాది 9 నుంచి 10 వేల ఎకరాల్లో కూడా మిర్చి పంటను సాగు చేయని పరిస్థితి నెలకొంది. రైతులు ఏ పంట వేసినా నష్టాలు తప్పడం లేదు.


పెద్దారవీడులో సాగులో మిరప పంట

ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేకపోవడం , పెట్టుబడి సాయం చేయకపోవడం, గిట్టుబాటు ధర కల్పించి భరోసా కల్పించకపోవడం వెరసి రైతులు నష్టాలబాట పడుతున్నారు. గతంలో వైఎ స్సార్ సీపీ ప్రభుత్వం రైతుకు మద్దతు ధరతో పాటు పంట నష్టపరిహారం అందించి ఆదుకుంది. గతం లో మిర్చి క్వింటా రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు ధర పలికింది. రెండేళ్ల నుంచి క్వింటా రూ.8 వేల నుంచి రూ.13 వేలకు పడిపోయింది. మిర్చి రైతులు ఎన్నడూ లేని నష్టాలు ఈ రేండేళ్ల నుంచి వచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది పంట నష్టపరిహారం అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

తప్పని నష్టాలు

మిర్చి పంట మొదటి నుంచి ఖరీదైన ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేయాల్సి ఉంటుంది. పంటకు తెగుళ్ల బెడద ఎక్కువ, రూ.లక్షలు పెట్టు బడి పెడితేగానీ అనుకున్నంత దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. గతేడాది మిర్చి రైతుకు బ్లాక్ సంవత్సరమని చెప్పవచ్చు. పంట ఎక్కువగా సాగు చేసినా ధరలు పడిపోవడంతో నష్టాలు తప్పలేదు. దీంతో ఈ ఏడాది మిర్చి పంటపై రైతుకు ఆసక్తి తగ్గి ఇతర ప్రత్యామ్నాయ పంటలైన పొగాకు, మొక్కజొన్న, ఆరటి, బొప్పాయి పంటపై ఆసక్తి చూపుతున్నారు.

అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే తాటిపర్తి


ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి

యర్రగొండపాలెం: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీదేవి భూదేవి సమేత కొప్పుకొండ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ మేరకు ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కం దూరి కాశీవిశ్వనాథ్, వివిధ విభాగాల నాయకులు కె.ఓబులరెడ్డి, సయ్యద్ జబీవుల్లా, ఆర్.అరుణమ్మ, పబ్బిశెట్టి శ్రీనివాసులు, సూరె శ్రీనివాసులు, సూరె వెంకటస్వామి, దోగిపర్తి సంతోష్ కుమార్, గోళ్ల కృష్ణారావు, సూరె ప్రసాద్, ఎస్.వెంకటరెడ్డి, డి.సుబ్బారెడ్డి, యక్కలి రాంబాబు, షేక్ మహ్మద్ ఖాశిం, ఆలయ నిర్వాహకులు అనిశెట్టి ఏడుకొండలు, పమిడిమర్రి రామచం ద్రయ్య, కందూరి ఆదినారాయణ, ఎస్.శ్రీనివాసులు, పరిటాల సుబ్బారావు పాల్గొన్నారు.

జీఎస్టీపై అవగాహన


వ్యాపారికి జీఎస్టీ గురించి వివరిస్తున్న అధికారులు

కురిచేడు: స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో బుధవారం సూపర్ జీఎస్టీపై జిల్లా కమర్షియల్ ట్యాక్స్ అధికారి సుమన్ అవగాహన కల్పించారు. సమావేశం అనం తరం మండల పరిషత్ కార్యాలయం నుంచి మెయిన్ సెంటర్ వరకు ఉన్న ప్రతి షాప్ వద్దకు వెళ్లి సూపర్ జీఎస్టీపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. మండల పరి షత్ అభివృద్ధి అధికారి పి.సత్యప్రసాద్, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి కేజీఎస్ రాజు పాల్గొన్నారు.

తాళ్లూరు: రైతులు ఉపయోగించే వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ 12 నుంచి 5 శాతం వరకు తగ్గించినట్లు ఎంపీడీవో పి.అజిత, మండల వ్యవసాయాధికారి బి. ప్రసాద్‌రావు అన్నారు. తగ్గిన జీఎస్టీ ధరలపై రైతులు, ప్రజలు మండల కేంద్రం తాళ్లూరులో బుధ వారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పనిముట్లు కొనుగోలు చేసే సమ యంలో అసలు ధరలు గమనించాలని చెప్పారు.

రీసర్వేను సద్వినియోగం చేసుకోవాలి


రైతులతో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్

దొనకొండ: మండలంలోని పెదన్నపాలెం, సంగా పురం గ్రామాల రైతులు రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ కేవీ నాగార్జునరెడ్డి సూచించారు. బుధవారం మండలం లోని పెదన్నపాలెం, సంగాపురం గ్రామాల్లో రీ సర్వేపై రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే సమయంలో పొలాల వద్ద ఉండి ఏవైనా లోపాలు ఉంటే సంబంధిత సర్వేయర్లతో మాట్లాడి సరి చేసు కోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ సచివాలయాల్లో రైతులతో సమావేశమయ్యారు. ఈ రెండు గ్రామాల్లో 3వ తేదీ నుంచి రీ సర్వే ప్రారంభమ వుతుందని, రైతులు సర్వే బృందానికి సహకరిం చాలని కోరారు. పెదన్నపాలెంలో 758 ఎకరాలు, సంగాపురంలో 2029 ఎకరాల్లో రీ సర్వే జరుగుతుం దని నాగార్జునరెడ్డి తెలిపారు. ఆర్ఐ ఎస్.రామా రావు, మండల సర్వేయర్ మస్తాన్ దర్బార్ వలి, లైసెన్స్ సర్వేయర్ సీహెచ్ వెంకట్రావు, సచివా లయం సర్వేయర్ శ్రీను పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి


వెంకటేశ్వర్లును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

దర్శి: ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడంలో అన్న వరం ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు వరకాల వెంకటేశ్వర్లు సేవలు మరువ లేనివని విద్యాశాఖా ధికారి రమాదేవి అన్నారు. బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లు ఉద్యోగ విర మణ సభను గురు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహిం చారు. రమాదేవి మాట్లాడుతూ సౌమ్యులు, మంచి ఆలోచనపరులు, సమాజం కోసం తన వంతు సాయం చేయాలని వెంకటేశ్వర్లు పరితపించే వారని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు ఖాదర్ మస్తాన్, వెన్నెల శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ 1938 జిల్లా అధ్యక్షుడు బి.వెంకట్రావు మాట్లాడారు. బీసీ ఈఎఫ్ ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు, సహాధ్య క్షుడు నజీర్ కోశాధికారి ప్రసాద్, గౌరవాధ్యక్షుడు గురుబ్రహ్మం, బాలసుబ్రహ్మణ్యం, వేణు, జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీను, టి.రాజశేఖర్, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ నారాయణ, అధ్యక్షుడు శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి పి.ఖాసిం పాల్గొన్నారు.